ప్రజాశక్తి

ఆదివారం 22 డిసెంబర్ 2024

5





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌ను కలిసిన
ఆవాజ్ జిల్లా కమిటీ బృందం

ప్రజాశక్తి-నెల్లూరు :ఆవాజ్ జిల్లా కమిటీ బృందం శనివారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మైనార్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వక్ఫ్ బోర్డు ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ బృందంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రఫీద్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, షేక్ నజీర్ భాష, సయ్యద్ సర్దార్ అహ్మద్, సయ్యద్ అన్వర్‌లు ఉన్నారు.



ముగిసిన సాగునీటి సమరం..!

నాలుగేళ్ల తరువాత నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు దశల్లో నిర్వహించిన ఎన్నికలు శనివారం ముగిశాయి. అధికార టిడిపి పూర్తి ఆధిపత్యం సాధించింది. ఎక్కడా ప్రతిపక్షాలు పోటీ రాకపోవడంతో అంతా అధికారపార్టీ నేతలు సమన్వయంతో ఎన్నికలు నిర్వహించారు. ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా, సాగునీటి సంఘాల ఎన్నికలు జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ముగిశాయి. చివరి అంకమైన ప్రాజెక్టు కమిటీల ఎంపిక శనివారం సజావుగా.. ప్రశాంతంగా.. ఏకగ్రీవంగా జరిగాయి. సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఈ నెల 14న వాటర్ యూజర్స్ అసోసియేషన్లు.. ప్రాదేశిక నియోజ కవర్గాల (టీసీ) ఎన్నికలు జరగగా..17న డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నిక జరిగిన విషయం విధితమే. ప్రాజెక్టు కమిటీల ఎన్నిక శనివారం జరిగింది. జిల్లాలో ఆరు ప్రాజెక్టు కమిటీలు ఉండగా ఐదు ప్రాంతాలలో ఎన్నికలు నిర్వహించారు.

అధికారపార్టీ ఆధిపత్యం

పెన్నార్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఎన్నిక నెల్లూరు రామలింగాపురంలోని ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. సోమశిల ప్రాజెక్టు కమిటీ ఎన్నిక నెల్లూరు దర్గామిట్టలోని సోమశిల ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయంలోను, ... కనుపూరు



పెన్నా డెల్టా ఛైర్మన్‌గా ఎన్నికైన రాజగోపాల్‌రెడ్డి, వైఎస్ ఛైర్మన్ బీద గిరిధర్‌ను అభినందిస్తున్న నేతలు

కాలువ ప్రాజెక్టు కమిటీ ఎన్నిక నెల్లూరు ఆర్డీవో కార్యాలయ ఆవరణంలోని ఎంపిడివో కార్యాలయంలో జరిగాయి. గండిపాలెం ప్రాజెక్టు కమిటీ ఎన్నిక గండిపాలెంలో... రాళ్లపాడు ప్రాజెక్టు కమిటీ.. వి ఆర్ ఆనకట్ట సిస్టం ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు కందుకూరులో జరిగాయి. మేజర్ ప్రాజెక్టులకు సంబంధించి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు ప్రాజెక్టు కమిటీ ని ఎన్నుకోగా... మైనర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులు ప్రాజెక్టు కమిటీలను ఎన్నుకున్నారు.

ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు వీరే

పెన్నార్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గా జెట్టి రాజగోపాల్ రెడ్డి.. వైస్ ఛైర్మన్ గా బీద గిరిధర్.. సోమశిల ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గా వేలూరు కేశవ చౌదరి.. వైస్ ఛైర్మన్‌గా పులుగుంట మధుమోహన్ రెడ్డి లు ఎన్నికయ్యారు. కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గా వడ్డినేని చినమస్తానయ్య.. వైస్ ఛైర్మన్‌గా తుళ్లూరు రామయ్య.. గండిపాలెం ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గా ఆదుసుమల్లి వెంకటసుబ్బయ్య.. వైస్ ఛైర్మన్ గా.. కె. రమణారెడ్డి, రాళ్లపాడు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గా ఏలూరు వెంకటేశ్వర్లు.. వైస్ ఛైర్మన్ గా నరాల మాలకొండారెడ్డి.. వి ఆర్ కోట ఆనకట్ట సిస్టం ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గా తలపనేని వెంకట రవీంద్రబాబు.. వైస్ ఛైర్మన్ గా తోకల మాల్యాద్రి ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్ట్ కమిటీలకు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారికి ఎన్నికల అధికారులు డిక్లరేషన్ పత్రాలు అందజేశారు. గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శులకు టిడిపి ఎంఎల్‌ఎలు, నేతలు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-నెల్లూరు :బాలాజీనగర్‌లోని నలంద పాఠశాలలో సైన్సు ఎక్సపో నిర్వహించారు. ముఖ్య అతిథిగా నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు. చంద్రయాన్ -3 వాటర్ ప్యూరిఫికేషన్, స్మార్ట్ సిటీ ఈప్రాజెక్టులు ఆకట్టుకున్నాయని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ ఫహీమ్, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మాట్లాడారు. నలంద పాఠశాల ఛైర్మన్ మజహర్, అంచూరి శ్రీనివాసులు నాయుడు, నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేందర్ రెడ్డి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీ మోహన్ రాజు, విక్రమ సింహపురి యూనివర్సిటీ యన్.ఎస్. ఎస్. కోఆర్డినేటర్ అల్లం ఉదయ్ శంకర్, ప్రొఫెసర్ మణికంఠ, సెట్నెల్ సి.ఇ.ఓ బి.శ్రీనివాసరావు ఉన్నారు.



విజేతలకు కప్ అందజేస్తున్న దృశ్యం

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ఈనెల 19 ,20 తేదీల్లో ఒంగోలు డి ఎ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ప్రకాశం జిల్లా స్థాయి పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2024లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కందుకూరు విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్స్ , వ్యక్తిగత అథ్లెటిక్స్ ఛాంపియన్స్ , 4400 మీటర్స్, హాయ్ జంప్, ట్రిబుల్ జెంబు, జాబిల్లింగ్ తో, విభాగాల్లో మొదటి స్థానం ,లాంగ్ జంప్, జాబిల్లింగ్ త్రో లో రెండో స్థానం, 800 మీటర్స్ రన్నింగ్ లో మూడో స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె. వస్తానయ్య, కళాశాల సిబ్బంది అభినందించారు.

విద్యా రంగ సమస్యల పరిష్కారంపై
రాజీలేని పోరాటాలు : ఎస్‌ఎఫ్‌ఐ



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. శనివారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 46 వ మహాసభలు అన్నమయ్య సర్కిల్ యు.టి.ఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ 46 వ జిల్లా మహాసభల్లో విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు భవిష్యత్ కర్తవ్యాలపై నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం విద్యార్థులకు సమస్యలు గుర్తించి, వారి హక్కులను కాపాడే క్రమంలో రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. విద్యార్థులకు శాస్త్రీయ విద్యనందించేందుకు ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం కషి చేస్తుందన్నారు. ప్రధానంగా డిగ్రీ విద్యార్థులకు విద్యా , వసతి దీవెన పథకాలకు సంబంధించిన బకాయిలు ఉన్నాయన్నారు. సుమారుగా రూ. 3,480 కోట్ల మేరకు ఈ బకాయిలున్నాయన్నారు. ఈ బకాయిల చెల్లింపుపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, స్పష్టమైన ప్రకటనలు చేయకపోవడం దారుణ మన్నారు. జిఒ నెంబర్ 77 పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునేటువంటి విద్యార్థులకు చాలా నష్టం చేకూరుతుందని, ఈ జివోను రద్దు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి నెల్లూరులో విఆర్ విద్యాసంస్థలను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఎన్నిక

నగరంలో జరుగుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 46వ మహాసభ ముగింపు సందర్భంగా 13 మంది సభ్యులతో నూతన కమి టీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్య దర్శులుగా వెన్ను నరేంద్ర, మెండా శ్రీహ ర్షలు ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షు లుగా మావీన్ సహాయ కార్యద ర్శులుగా జీవన్,విష్ణు , జిల్లా కమిటీ సభ్యులుగా అభిలాష్, కషిఫ్, ప్రశాంత్, నని, విక్రమ్, దేవంద్ర,వేణు, లాజర్‌ల ఎన్నికయ్యారు.



ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెన్ను నరేంద్ర, మెండా శ్రీ హర్ష

అవుట్ సోర్సింగ్ టీచర్ల వంటా -వార్పు

నెల్లూరు :తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గడిచిన నెల రోజుల నుంచి గిరిజన గురుకులం అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యా యులు ఆందోళన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఐటిడిఎ కార్యాలయం ఎదుట గిరిజన గురుకులంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న వంటా-వార్పుతో తమన నిరసన తెలిపారు. కొండాయపాలెం గేట్ సెంటర్ వద్దనున్న సమగ్ర గిరిజనాభివద్ధి సంస్థ (యానాదులు) ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం ఎదుట జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్టయ్య గురుకులం టీచర్స్ జిల్లా అధ్యక్షులు తార, జిల్లా నాయకుల కిషోర్ ప్రసంగించారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నాయకులు మాలకొండయ్య, గురుకులం టీచర్స్ యూనియన్ నాయకులు కేవీ రమణ, కష్ణ,సునీల్, ప్రదీఫ్, భరత్, కళ్యాణి, రాజ్యలక్ష్మి, సుబ్బలక్ష్మి, దిల్షాద్, ఏజాస్, కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : రూ. 3 లక్షల వార్షిక వేతనంతో పదిమంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు లుమీన డేటా మ్యాట్రిక్స్ కు ఎంపికైనట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే విజయ్ శ్రీనివాస్ తెలిపారు .శనివారం కంపెనీ హెచ్.ఆర్‌లు మెక్సిల్,పెట్రిక్స్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో పదిమంది విద్యార్థులు రూ. 3 లక్షల వేతనంతో ఉద్యోగ అర్హత సాధించారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో పది మంది విద్యార్థులు ఎంపిక కావడం కాలేజీ విద్యార్థులు సమర్థతకు తార్కాణమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు.ఇంటర్వ్యూ కార్యకలాపాలను అకడమిక్ ఇన్ చార్జి ఎస్.ఎన్.మీరావలి, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే.కోటయ్య, ప్లేస్మెంట్ ఇన్ చార్జ్ సాహిత్య, ప్లేస్మెంట్ కార్యకలాప ఇన్ చార్జి సుమలత పర్యవేక్షించారు.



ఉద్యోగాలకు ఎంపికైన ప్రకాశం విద్యార్థులు



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

నిత్యం ప్రజల్లోనే ఉంటా..
భారీగా పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : నిత్యం ప్రజల్లోనే, ప్రజలతోనే మీలో ఒకడిగా ఉంటానని ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఎప్పుడూ మీతోనే ఉంటానని, ఒక్క నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోనే రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నానని, . శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్‌లో సుమారు రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శంకుస్థాపన చేశారు. తాను అందుబాటులో ఉంటే నెల్లూరు రూరల్ లో జరిగే ప్రతి కార్యక్రమానికీ హాజరవుతా నన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తి నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా మనకు దొరకడం మన అదృష్టమన్నారు. టిడిపి సీనియర్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : చెన్నయ్‌కి చెందిన ఇంటెలెక్ట్ డిజైన్ అరిన సాఫ్ట్‌వేర్ కంపెనీ వారి ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఉల్లాస్ ట్రస్ట్ సిబ్బంది సర్వీస్ డెలివరీ మేనేజర్ దింటకుర్తి బాలకష్ణ సారథ్యంలో కందుకూరు ప్రభుత్వ బాలికల ,బాలుర పాఠశాలలో 9, 10వ తరగతి చదువుతున్న 20మంది విద్యార్థులకు రూ. 20 వేల మెరిట్ స్కాలర్షిప్‌లను శనివారం అందజేశారు. దింటకుర్తి బాలకష్ణ మాట్లాడారు. బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పార్వతి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు,సంబంధిత సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డి.శిరీష పాల్గొన్నారు.

ఎఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిపిఐ కార్యాలయంలో శనివారం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) నూతన కమిటీని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.15 మందితో ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులుగా చేవూరు దుర్గాప్రసాద్ ప్రధాన కార్యదర్శులుగా బొజ్జ చంద్రమోహన్ ఎన్నికయ్యారు.



సైదాపురంలో..

అమిత్ షాను తొలగించాలి

సైదాపురం :కేంద్ర హోంమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవ మానపరడాన్ని నిరసిస్తూ మండల కేంద్రం లో దళిత బహుజనుల ఐక్య వేదిక ఆధ్వ ర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజనుల ఐక్య వేదిక గౌర వాధ్యక్షులు మండల పశువైద్య అధికారి.డాక్టర్ బొడ్డు ప్రసాద్. రమణయ్య ఉన్నారు.

కందుకూరు : అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్,రాజశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం కందుకూరు పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద పి డి ఎస్ యు.,,ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఎల్ రాజశేఖర్ మాట్లాడారు. ఎపిట ియఫ్ సీనియర్ నాయకులు ఆర్. హరి బాబు, లాయర్ బ్రహ్మయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కె.నాంచార్లు, పి డి ఎస్ యూ మాజీ జిల్లా అధ్యక్షులు బాలకోటయ్య, నాగేశ్వరరావు ఉన్నారు.


'రాళ్లపాడు' ప్రాజెక్టు ఛైర్మన్‌గా 'ఏలూరి'

ప్రజాశక్తి - లింగసముద్రం

కందుకూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న రెండు సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో రాళ్లపాడు ప్రాజెక్టు సాగునీటి సంఘం ఛైర్మన్‌గా లింగసముద్రం మండలం చిన పవనికి చెందిన ఏలూరి వెంకటేశ్వర్లు, వి.ఆర్.కోట సప్లై ఛానల్ ఛైర్మన్‌గా కందుకూరు పురపాలక సంఘం పరిధిలోని ఆనందపురం గ్రామానికి చెందిన తల్లపనేని రవీంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ ఆధ్వర్యంలో రాళ్లపాడు ప్రాజెక్టు అధ్యక్ష,ఉపాధ్య ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రాళ్లపాడు ప్రాజెక్టు ఛైర్మన్ గా లింగసముద్రం మండలం చినపవని గ్రామానికి చెందిన ఏలూరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నరాల మాలకొండ రెడ్డిని పార్టీ నేతల సూచన మేరకు ఆయా సంఘాల పరిధి లోని టిసి మెంబర్లు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అనంతరం కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నేతలకు నియామక పత్రాలను కార్యాలయంలో శనివారం అందజేశారు. కందుకూరు ఎంపిడిఒ కార్యాలయంలో కావలి ఆర్డీఓ వంశీకష్ణ ఆధ్వర్యంలో విఆర్ కోట సప్లై ఛానల్ అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక జరిగింది. వి ఆర్ కోట సప్లై ఛానల్ అధ్యక్షునిగా కందుకూరు పురపాలక సంఘం పరిధి లోని ఆనందపురం గ్రామానికి చెందిన తల్లపనేని రవీంద్ర, ఉపాధ్యక్షులుగా మోపాడు గ్రామానికి చెందిన తోకల మాల్యాద్రి తదితరులను టిసి మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకష్ణ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తదితరులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికైన ప్రతినిధులు మాట్లా డుతూ ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జనిగర్ల నాగరాజు, కంద్రా మాల్యాద్రి, సోంపల్లి మనోహర్,పువ్వాడి వేణు, వంకాయల పాటి మాల్యాద్రి తదితరులు ఉన్నారు.



సబ్ కలెక్టర్‌తో రాళ్లపాడు ప్రాజెక్టు కమిటీ



విఆర్‌కోట సప్లై ఛానల్ ఛైర్మన్‌గా డిక్లరేషన్ అందుకుంటున్న తల్లపనేని రవీంద్ర

అంతర్జాతీయ న్యూరాలజీ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని హోటల్ మినర్వా గ్రాండ్‌లో నెల్లూరు అపోలో హాస్పిటల్, చిత్తూరు అపోలో మెడికల్ కళాశాల, డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "పెరల్స్ ఇన్ క్లినికల్ న్యూరాలజీ" అనే అంశంపై 10వ వార్షిక అంతర్జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు డాక్టర్ బింధు మీనన్ పర్యవేక్షణలో మొదటి రోజు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు కార్యక్రమం ప్రారంభోత్సవంలో అపోలో హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్, న్యూరాలజీ విభాగ అధిపతి డాక్టర్ బింధు మీనన్ మాట్లాడుతూ ఈ సదస్సుకు దేశీయంగా అంతర్జాతీయంగా ప్రఖ్యాత సంస్థల నుంచి 24 మంది న్యూరో స్పెషలిస్టులు, మరో 270 మంది వివిధ వైద్య నిపుణుల ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. సదస్సులో వైద్య విజ్ఞాన భాగస్వామ్యం, నెట్ వర్కింగ్, నైపుణ్యాభివద్ధి అంశాలపై ఒకే వేదికపై చర్చలు నిర్వహించడంతోపాటు, రోగుల ఆరోగ్యం, సంరక్షణ మెరుగుపరిచేందుకు కలిసి విజ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి పంచు కోవాలని పిలుపు నిచ్చారు. నగరంలో తన పర్యవేక్షణలో సదస్సు నిర్వహించే అవకాశం దక్కడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ 4 గంటల సమయాన్ని కేటాయించడం సంతోషకరమన్నారు. "పెరల్స్ ఇన్ క్లినికల్ న్యూరాలజీ" సదస్సులో భాగంగా జాతీయ అంతర్జాతీయ న్యూరాలజీ నిపుణులు న్యూరాల జీ వైద్య విభాగంలో నూతన ఆవిష్కరణలపై చర్చలు నిర్వహించారు.క్లిష్టతరమైన స్ట్రోక్ మేనేజ్ మెంట్, ఎపిలెప్సీ, న్యూరోడిజెనరేటివ్ డిజార్డర్స్ అంశాలపై బంద చర్చలు నిర్వహించి న్యూరాలజీ వైద్యంలో పలు సరికొత్త సమాచారాన్ని తెలుసుకున్నారు. ఈ సదస్సు నిర్వహణను అపోలో హాస్పిటల్స్ సిఈఓ నవీన్ రెడ్డి, అపోలో హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, అపోలోహాస్పిటల్స్ మెడికల్సర్వీసెస్ చీఫ్ డాక్టర్ రోహిణి, ఏపి మెడికల్ కౌన్సిల్ నుండి డాక్టర్ జి. అశోక్ పర్యవేక్షించారు.



గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఆ విద్యా సంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 22వ తేదీన శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత శాస్త్ర దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్ బి. నరేంద్రబాబు ,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం నెల్లూరు జిల్లా కేంద్రంలోని ప్రగతి చారిటబుల్ ట్రస్ట్, మానసిక వికలాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. పిల్లల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. జగనన్న పుట్టినరోజు సందర్భంగా మానసిక వైకల్యం కలిగిన పిల్లలతో సరదాగా గడిపడం, ఆడించి,బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం తనకెంతో సంతోషమని పూజిత అన్నారు.



ఎంఎల్‌సి కార్యాలయంలో..

కందుకూరు : వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు కందుకూరు వైసిపి జరిగాయి. 52 కేజీల భారీ కేకును కట్ చేశారు. వైసిపి నాయకులు తోకల కొండయ్య,ముప్పవరపు.కిషోర్ రావులకొల్లు బ్రహ్మానందం,గణేషం.గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న,చీమల.వెంకటరాజా,పాశం కొండయ్య, ఆవుల మాధవరావు, వల్లూరికోటేశ్వరరావు,గేరా. మనోహర్,పిడికిటి. శంకర్,షేక్.రహీం ఉన్నారు.

సైదాపురం :మండలంలోని మర్లపూడి, సైదాపురం గ్రామాల్లో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మర్లపూడిలోని రక్త దాన శిబిరం జరిగింది. వైసిపి వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్ ఉన్నారు.

నెల్లూరు డెస్క్: నెల్లూరు నగరంలోని రాంజీనగర్‌లో వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి అభిమానుల మధ్య ఆయన భారీ కేక్ కట్ చేసి చేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు రక్తదానం చేశారు.



గుడ్లూరు : వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గుడ్లూరు బస్టాండ్ సెంటర్లోని వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిర్వహించారు. మండల కన్వీనర్ కాపులూరి కష్ణ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించాంచారు.

కేంద్ర పథకాలు అమలు చేయండి : వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అమలు చేసి, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికార యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని జెడ్‌పి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జెడ్‌పి ఛైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే అత్యున్నత లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ సిఇఒ విద్యారమ, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి ఆర్ డి ఎ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, సుశీల, వేణుగోపాల్, శ్రీనివాసులు, డీఈఓ బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, డిప్యూటీ డిఎంహెచ్ఒ ఖాదరవల్లి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి

పెండింగ్ కేసులను పరిష్కరించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి -గుడ్లూరు :పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం చూపాలని కందుకూరు డిఎస్‌పి సిహెచ్ వి సుబ్రహ్మణ్యం సిఐ, ఎస్ఐలని ఆదేశించారు గుడ్లూరు సర్కిల్ కార్యాల యాన్ని డిఎస్‌పి శనివారం తనిఖీ చేశారు.పోలీస్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై ఆరా తీశారు. భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలకు సంబంధించిన కేసులను ఇరువర్గాల మధ్య ఉన్న చిన్న చిన్న తగాదాలను సత్వరమే పరిష్కరిం చాలన్నారు.శాంతిభద్రతలను పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సిఐ మంగారావు, ఎస్ఐ వెంకట్రావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'మాలకొండ'లో భక్తుల సందడి

ప్రజాశక్తి వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. భక్తుల నుంచి ఆలయానికి వివిధ రూపాల్లో రూ.5,79610 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కెవి సాగర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

చేవూరులో 'సాగునీటి' దుమారం..

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

తాము అధికార పార్టీ నాయకులం.. తమను ఎవరు ప్రశ్నిస్తారన్న ధీమాతో అధికార పార్టీ నాయకులు గుట్టు చప్పుడు కాకుండా చేసిన రాజకీయం గ్రామంలో దుమారం రేపింది. గ్రామస్తులెవరికీ ఇటీవల జరిగిన నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు, సభ్యుల ఎన్నిక గ్రామస్తుల్లో అసంతప్తికి కారణంగా మారింది. చేవూరులో నీటి వినియోగదారుల సంఘం ఎన్నిక జరిగింది. ప్రతిపక్ష పార్టీ ఎక్కడ కూడా పోటీకి నిలబడకపోవడంతో అధికార పార్టీ నాయకులే సంఘం అధ్యక్షుడు, సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడితో కలిపి 6 క్లస్టర్లు ఉన్నాయి. ఇక్కడే చెవూరుకు చెందిన ఒక టిడిపి నాయకుడు ఈ ఎన్నికలో చేసిన రాజకీయం చర్చకు దారితీసింది. 4 వేలకు పైగా జనాభా ఉన్న చేవూరులో ఓసీ లు, బీసీలతోపాటు దళితులు కూడా ఎక్కువగానే ఉన్నారు.టిడిపిలోనే ఉన్న కొంతమంది ఎస్సీ సామాజిక వర్గం వారిని కూడా పక్కనపెట్టి నీటి వినియోగదారుల సంఘంలో నియమించాల్సిన ఐదుగురు సభ్యులను కూడా కేవలం యాదవ సామాజికవర్గం వారిని నియమించడంతో మిగిలిన కులాలలో అసంతృప్తి నెలకొంది. గ్రామంలో టిడిపి మద్దతు దారుడిగా ఉన్న గ్రామ సర్పంచ్‌కి తెలియకుండానే ఎన్నిక నిర్వహించారు. . చేవూరు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలలో అధ్యక్ష పదవిఓసి సామాజికవర్గానికి చెందిన మందలపు హరిబాబును ప్రకటించగా అధ్యక్షుడితో పాటు మిగిలిన ఐదుగురు సభ్యులైన కేవలం యాదవ సామాజిక వర్గం వారే.. దీని పలువురు విబేదిస్తున్నారు. దీనిపై ఎంఎల్‌ఎ ఇంటూరి పునరాలోచించి అన్ని సామాజికవర్గాల వారికి న్యాయం చేయాలని చేవూరు గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు కోరుతున్నారు.

గంజాయి విక్రయదారుడు అరెస్ట్

- 10.45కేజీల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం

ప్రజాశక్తి-కావలి : బెంగుళూరు, శివాజీ నగర్‌కు చెందిన వేలు సన్ ఆఫ్ సెల్వమణి అనే వ్యక్తిని ముసునూరు టోల్ గేట్ సమీపాన అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా శనివారం కావలి రూరల్ సి.ఐ. రాజేశ్వరరావు తన సిబ్బందితో దాడి చేసి పట్టుకుని, అతని నుండి రూ.1.75లక్షల విలువైన 10.45కేజీల గంజాయిని, రెడ్‌మి మొబైల్‌ను స్వాధీనం చేసుకుని, వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడు విశాఖపట్నం ఏరియాలో రాజు అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, అమ్ముకుంటున్నట్లు తెలిపాడని కావలి డి.ఎస్.పి. పి.శ్రీధర్ వెల్లడించారు. శనివారం ఉదయం డి.ఎస్.పి. కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రయదారుడైన వేలును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు, A2 రాజు పరారీలో ఉన్నట్లు, త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్.పి. కృష్ణకాంత్ ఆదేశాలమేరకు, కావలి డి.ఎస్.పి. శ్రీధర్ సూచనల మేరకు కావలి రూరల్ సిఐ, తన సిబ్బంది, ఎస్ఐలు సి.హెచ్.తిరుమలరెడ్డి, ఎం.బాజీబాబు, హెడ్ కానిస్టేబుల్ ఆర్.రాధయ్య, కానిస్టేబుళ్ళు కె.ప్రసాద్, కె.వి.రాజేష్, డి.వి.సురేష్ ఈ గంజాయి విక్రయదారుడిని, అరెస్ట్ చేశారని తెలిపారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : విట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాంటీ ర్యాగింగ్ సెల్ ఆధ్వర్యంలో శనివారం "యాంటీ ర్యాగింగ్ అండ్ డ్రగ్ అబ్యూజ్" శీర్షికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి పట్టణ డి.ఎస్.పి. శ్రీధర్, అతిథిగా రెండవ పట్టణ సి.ఐ. గిరిబాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ విద్యాధర కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. డి.ఎస్.పి శ్రీధర్ విద్యార్థులను ఉద్దేశించి, ప్రస్తుత సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై, ఆన్‌లైన్ బెట్టింగ్ విధానాలకు బాధితులై, కుటుంబాలు ఆర్థిక పతనానికి ఎలా కారకులు అవుతున్నారో వివరించారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకడమిక్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ లిఖిత్ రెడ్డి, విద్యార్థులకు సామాజిక విషయాలపై అవగాహన కల్పించడం ద్వారా మంచి సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ సెల్ కోఆర్డినేటర్ ఈశ్వరయ్యను యాజమాన్యం అభినందించారు. కార్యక్రమాన్ని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ పర్యవేక్షించారు.

సామాజిక అంశాలపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : విద్యార్థులకు బాల్యం నుంచే సామాజిక స్పృహ, వివిధ అంశాలపై సృజనాత్మకతను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డి.ఎస్.పి. శ్రీధర్ పేర్కొన్నారు. ముసునూరు రెడ్‌ఫీల్డ్ పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహించిన "కిడ్స్ ఫెయిర్"ను ఆయన ప్రారంభించారు. రెడ్‌ఫీల్డ్ కరస్పాండెంట్ సాయి అభినవ్, అకడమిక్ హెడ్ హరిణిలను అభినందించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ అంశాలను ఆయన సందర్శించి వారిని ప్రశ్నిస్తూ అభినందించారు. ప్రకృతి వాతావరణంలో చదువు అంటే ఆట అనే భావన కల్పిస్తూ విద్యార్థులకు రెడ్‌ఫీల్డ్‌లో విద్యను అందిస్తున్నట్లు కరస్పాండెంట్ అభినవ్ తెలిపారు.

ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తిమ్మారెడ్డిపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని గణిత దినోత్సవంగా ప్రతియేటా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని వెలికితీసేందుకు గణితంలో క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. వారిలో ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశామన్నారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు, సి.హెచ్. శ్యామల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - కావలి : అవసరమైన వారికి తగు విధంగా స్పందించి పదిమందికి ఉపయోగ పడటానికి సంకల్పంతో ఏర్పాటు చేసిన శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎ.ఎం.సి. మాజీ డైరెక్టర్ పుల్లి చక్రపాణి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రజనీ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ కష్ట కాలంలో నిరంతరం సహాయపడుతున్న శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఛారిటీ అధ్యక్షులు పొన్నగంటి మాధవి మాట్లాడుతూ చిడిపోతు కృష్ణ కుమారి జ్ఞాపకార్థం, ప్రవాస భారతీయులైన పెనికలపాటి రామకృష్ణ, వారి సతీమణి అనిత, కొత్త పల్లి కిరణ్, కవిత, చిడిపోతు పాపయ్య (రిటైర్డ్ హెడ్మాస్టర్)ల సహాయంతో దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో మద్దూరుపాడు యువజ అక్కిలగుంట రమేష్, దయాకర్, భాస్కర్, ఐజాక్, సిద్దు, చార్లీ, సురేంద్ర, బాలకృష్ణ, యోహాను, శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఆకుతోట పద్మావతి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత రామిశెట్టి వెంకట సుబ్బారావు శనివారం పరిశీలించారు. ట్రస్ట్ సహకారంతో గత 4 నెలలుగా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రం పాఠశాలలోని శిక్షణ తరగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ జయమ్మ, ట్రస్ట్ చైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో సరస్వతి నమస్తుల్యం మండల కమిటీ చైర్మన్ మద్దూలూరి ప్రసాదరావు, ట్రస్ట్ నిర్వాహకురాలు మెతుకు రాజేశ్వరి, సభ్యురాలు గండె భవాని, కుట్టు శిక్షణ టీచర్ రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపకరణాల కోసం ప్రత్యేక శిబిరం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నిపెడ్ సంస్థ అనుబంధ సంస్థ సీఆర్సీ నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం అర్హులైన దివ్యాంగులకు, వృద్ధులకు అవసరమైన ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అర్హులైన వారందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంస్థ ప్రతినిధి రమ మాట్లాడుతూ నిపెడ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ అని, దాని అనుబంధ సంస్థ సీఆర్సీ వెంకటాచలంలో ఏర్పాటు చేశారన్నారు. సంస్థ ప్రతినిధి పి.దామోదర్, ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్, కార్యాలయ ఏఓ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి జంగమ సేవ సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పుల్లారెడ్డి నగరంలో గొట్టిపాటి చిన సుబ్బానాయుడు కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు టి.గౌరీశంకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గౌరీశంకర్ మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు చంద్రమౌళి కందుకూరి, బిసి ఐక్యత భవన్ అధ్యక్షుడు అడ్డంకి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కందుకూరి రాజేశ్వరరావు, బి గిరిబాబు, పాముగు అమర్నాథ్, కె.సిద్దు, ఎ.సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'కలయిక విజ్ఞాన కేంద్రం' సన్నాహక సమావేశం



పాల్గొన్న ప్రముఖులు

ప్రజాశక్తి-కావలి : కావలి రామమూర్తి పేట ఆనంద్ హాస్పిటల్స్‌కు అతిసమీపంలో ఉన్న కలయిక కళ్యాణ మండపంలో నిర్వహించిన రాంప్రసాద్, లావణ్య దంపతులు, మండపంలో 'కలయిక విజ్ఞాన కేంద్రం' (గ్రంథాలయం – రీడింగ్ రూము – సామాజిక సంస్థల సమావేశ కేంద్రం) ఏర్పాటు చేసే ఉద్దేశంతో శనివారం సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. వివిధ సామాజిక, మహిళా స్వచ్ఛంద సంస్థల జనవిజ్ఞాన వేదిక ఎల్లర్గ్ క్లబ్ ప్రతినిధులు 20 మందికి పైగా పాల్గొని "కలయిక విజ్ఞాన కేంద్రం" ఏర్పాటు నిర్ణయం పట్ల తమ హర్షం వెలిబుచ్చారు. ఇటువంటి నిస్వార్థపూరిత సామాజిక ప్రయోజనకర ఆలోచన రావడం ఎంతో స్వాగతించాల్సిన గొప్ప విషయమని లావణ్య రాంప్రసాద్ దంపతులను అభినందించారు. [illegible] "కలయిక విజ్ఞాన కేంద్రం" [illegible] సన్నాహక సమావేశానికి కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద అధ్యక్షత వహించారు. [illegible] "కలయిక విజ్ఞాన కేంద్రం" సన్నాహక సమావేశంలో జెబిఎం నాయుడు, ఎల్లర్గ్ క్లబ్, చదరంగ సంస్థ అధినేత లక్ష్మి వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ నుండి పార్థసారథి, జమాయత్ ఇస్లామి ఇ హింద్ మదర్స సభ్యులు షేక్.ఫాతిమా, బుష్రా, పెన్నేర్ సంఘ ప్రతినిధి కె.ఎలిశ, [illegible] నుండి రామమూర్తి, ఎల్లర్గ్ క్లబ్ నుండి వీరాస్వామి, రోటరీ నుండి బి గోపీకృష్ణ, జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ రవికుమార్, సోషల్ వెల్ఫేర్ ప్రతినిధి ఇందిర, మాస్టర్ అథ్లెట్ జమున, స్త్రీమిత్ర సంఘటన నేత ఎల్.శ్యామల, కావలి మంటశాల రామచంద్రయ్య, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండా రెడ్డి, [illegible] తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



ఆత్మకూరులో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సిపిఎం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి దేవీరెడ్డి [illegible] మాట్లాడుతూ వివిధ జాతులు, వివిధ మతాలు, వివిధ కులాలు ఉన్న ఈ దేశాన్ని ఒకేతాటిపై నడపడానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. ఆ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు ఇవాళ రాజ్యాంగ వ్యతిరేక శక్తులుగా తయారు కావడం అనే దానిపై సిపిఎంగా తీవ్ర ఆందోళన చెందుతుందన్నారు. ఈ దేహాలు ముక్కలైనా.. ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమనే నినాదంతో వచ్చిన తాము ఈ రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. అనంతరం గంటా లక్ష్మీపతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, ఆవాజ్ జిల్లా నాయకులు యస్దాని, సీనియర్ నాయకులు ఎం.నాగేంద్ర మాట్లాడుతూ రాజ్యాంగం రాసి 75యేళ్ళ పూర్తయిన సందర్భంగా పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చ కార్యక్రమాన్ని స్పీకర్ ప్రవేశపెట్టారని తెలిపారు. అంబేద్కర్ రాయకుండా ఉంటే మనం పార్లమెంట్లో ఉండే వాళ్ళం కాదని, ఆయన్ను పొగడుతూ ఉంటే హోంమంత్రి అమిత్‌షా లేచి అవమానపరచడం సరైనది కాదన్నారు. వాళ్ళ ఆలోచన అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అని అన్నారు. అక్కడే ఉన్న సిపిఎం ఎంపి ఈ విషయాన్ని వెంటనే ఖండించారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ గురించి గొప్పగా చెప్పడం కూడా మనువాదులకు, ఆర్‌ఎస్‌ఎస్‌కు నచ్చడం లేదంటే ఈ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లా.. అని పేర్కొన్నారు. అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానించి మాట్లాడటం సిగ్గు చేటుగా భావిస్తున్నామన్నారు. అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేసి దేశప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. వోల్గా ట్రైలం మహబూబ్ బాషా, సాలారుద్దీన్, మున్సిపల్ యూనియన్ నాయకులు నాగేంద్ర, రమణయ్య, తదితరులున్నారు.

క్షమాపణలు చెప్పకపోవడం అన్యాయం

ప్రజాశక్తి-బిట్రగుంట : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బోగోలు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి, రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి, మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య పూలమాల వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడురోజుల క్రితం భారత పార్లమెంట్‌లో జరిగిన చర్చల్లో అంబేద్కర్ గురించి చర్చ విధానాల గురించి అవమానకరంగా మాట్లాడి భారత జాతిని అమిత్‌షా అవమానపరిచారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కాని ఆయన చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పకపోగా ఎదురుదాడి చేస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యవసాయ కమిటీ కార్యవర్గ సభ్యుడు ఎం.రాధాకృష్ణ, సీనియర్ నాయకులు యాదయ్య, పొట్లూరి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు బాదుల్లా, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఇజ్రాయిల్, దళిత నాయకులు బత్తుల రవిచంద్ర, ఇర్మియ, ఎంఆర్‌పిఎస్ నాయకులు నరసయ్య, ఎస్‌కె బాషా, తదితరులున్నారు.




యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ఇస్తున్న దృశ్యం

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరం ఉన్నత పాఠశాల, నందవరం మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌ను యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎస్.కె.నాయబ్ నందవరం ఉన్నత పాఠశాలకు, యుఆర్‌ఎస్ ట్రస్ట్ అధినేత జె.సురేష్ నందవరం మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులకు పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని 10 ఉన్నత పాఠశాలలకు, మోడల్ స్కూల్‌కు ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసినట్లు విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. తదనంతరం స్టడీ మెటీరియల్‌ను డొనేషన్ చేసిన సురేష్, ఎస్‌కె నాయబ్‌లను పాఠశాల సిబ్బంది, యుటిఎఫ్ మండల శాఖ ఘనంగా సత్కరించింది.

నియామక పత్రాలు అందజేత



ప్రజాశక్తి - ఉదయగిరి

మండలంలోని గండిపాలెం చెంచురామయ్య ప్రాజెక్టుకు చైర్మన్‌గా దంతులూరి వెంకట సుబ్బయ్య,వైజ్ చైర్మన్‌గా కొత్తపల్లి రమణా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై వారికి నియామక పత్రాలను టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ జెడ్‌పి చైర్మన్ పోన్నెబోయిన చెంచలబాబు యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయం ప్రాజెక్టు చైర్మన్,వైజ్ చైర్మన్ ఇతర సభ్యులు,రైతులకు జవాబు ధారిగా ఉండి ప్రతి నీటి బొట్టును సద్వినియోగం అయ్యేవిధంగా చూడాలన్నారు. అలాగే ఉదయగిరి నియోజక వర్గంలో అన్ని సాగు నీటి సంఘాలకు శాసన సభ్యులు కాకర్ల సురేష్ కృషితో ఏకగ్రీవంగా జరిగాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రైతులకు మహర్దశ గలదని ఆశాభవం వ్యక్తం చేశారు. తన తండ్రి పొన్నెబోయిన చెంచురామయ్య సాధించిన గండిపాలెం ప్రాజెక్ట్‌కు అత్య అధిక నిధులు సమకూర్చి రైతులందరికీ ఉపయోగపడాలని తెలిపారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ ఇఇ ఆర్. వెంకటేశ్వర్లు, ఎఇ అధికారులు మండల కన్వీనర్ బయ్యన్న యాదవ్, వరికుంటపాడు కన్వీనర్ మధుసూధన్ రావు, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాసులు నాయుడు, బొజ్జ నరసింహులు, నల్లిపోగు రాజ, యూత్ నాయకులు సాయి, బత్తిన వెంకటేశ్వర్లు, రవణయ్య యాదవ్ పాల్గొన్నారు.

అబ్దుల్ అజీజ్‌కు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి జామియా మసీదు కమిటీ సభ్యులు రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన హాజీ అబ్దుల్ అజీజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శనివారం నెల్లూరులోని తన కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి అభినందలను తెలిపారు. అనంతరం నియోజకవర్గ పలు అంశాలపై చర్చించారు. ఉదయగిరి కమిటీ నియోజవర్గ ప్రజలు తరుపున శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులు రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.

జనసేన సభ్యులకు అభినందనలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున సాగునీటి సంఘాలలో ఎన్నికైన వైస్ చైర్మన్లు, డైరెక్టర్లను ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ శనివారం అభినందించారు. సాగునీటి సంఘం వైస్ చైర్మన్ కరివేటి తిరుపతి, సభ్యులు లక్ష్మిశెట్టి సుమలత, పగడాల శ్రీహరి, గూడంశెట్టి దొరస్వామి శెట్టిలను సన్మానించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జెపి ప్రసాద్, మావిళ్ళ ఆనంద్, బత్తల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రూ.12 వేలు వితరణ

ప్రజాశక్తి-కావలి : శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆవరణంలో ముసునూరు రామాలయ పూజారి నవులూరి బాబురావుకి వారి కుమార్తె చదువు నిమిత్తం రూ.12వేలు కావలి బ్రాహ్మణ మహాసంఘం శనివారం సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు పి.వి.ఎస్. ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ నందనవనం మధుసూదన్ రావు వైస్.ప్రెసిడెంట్ తెలికేపల్లి వెంకటేశ్వర్లు, ఇసి మెంబర్ వివి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.



క్రిస్మస్ కానుకలు అందజేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ కానుకను ఆ గ్రామ టిడిపి నాయకులు ఏలూరి మాల్యాద్రి నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్‌సి కాలనీలో సుమారు 75 కుటుంబాలకు బెల్లం, నూనె, గోధుమపిండి, కందిపప్పు, చక్కెర, మినప పప్పు తదితర ఆరు రకాల నిత్యావసర సరుకుల కిట్లను తనసొంత నిధులతో పంపిణీ చేసినట్లు, వారి కుటుంబాలకు ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పూరి ధనమ్మ, వార్డ్ మెంబర్ మన్నం మోహన్‌రావు, మాజీ సర్పంచ్ వల్లాపురం విమలమ్మ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఆ ఎస్‌సి కుటుంబాల వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రూఅప్ ఛార్జీలతో భారం

ప్రజాశక్తి-బిట్రగుంట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై ట్రూఅప్ ఛార్జీలతో పెనుభారం మోపుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి పేర్కొన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా శనివారం బోగోలు మండలం చెంచులక్ష్మి గ్రామంలో ఉన్న సబ్ స్టేషన్ వద్ద సిపిఎం నేతలు నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టి వినతి పత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యులు టి.మాలాద్రి, మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై రూ.1800 కోట్లు అదనపు భారం మోపుతుందని, రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాకముందు కరెంటు ఛార్జీలు పెంచమని, అధికారంలోకి వచ్చి ప్రజలపై అధికభారం పోపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారంలోకి రాకముందు లోకేష్ పర్యటనలు స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని, మాట చెప్పి గత వైసిపి ప్రభుత్వం చేసిన విధంగానే టిడిపి ప్రభుత్వం కూడా ప్రవర్తిస్తుందని, స్మార్ట్ మీటర్లతో ప్రజలపై అధికభారం పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కాపగాస్తూ సామాన్యుడిని పట్టించుకోవడంలేదని, సామాన్యుడు బతకలేని పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చారని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు నిషేధించాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాధాకృష్ణ, సీనియర్ నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, యాదయ్య, వ్యకాసం నాయకులు బ్రహ్మయ్య, సిఐటియు మండల నాయకులు బాదుల్లా, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



ఆత్మకూరులో...

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

పేద ప్రజలకు తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ఐదేళ్ల పాటు సువర్ణ పాలన అందించాలని, మాటకు కట్టుబడే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని పలువురు వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ వైసిపి నాయకులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో రోగులకు, పండ్లు, బ్రెడ్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిరుపేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో సంగం మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి, ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, ముడి మల్లికార్జున, కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సూరి మదన్‌మోహన్ రెడ్డి, వెంగళరెడ్డి, బాలచంద్రా రెడ్డి, సురేంద్రరెడ్డి, బాల అంకయ్య, సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయబ్, శ్రీనివాసులు నాయుడు, హరిబాబు, మణి, జమ్రు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నాగినేనిగుంట సింగనపల్లి పంచాయతీల్లో వైసిపి నాయకులు రాచాల శ్రీనివాసులు యాదవ్, భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి, ఖాన్‌సావలీ, సత్యం కేక్ కటింగ్ చేసి జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని జగదేవిపేట గ్రామంలో స్థానిక నాయకులు బట్టేపాటి నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులరెడ్డి విచ్చేసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బెల్లంకొండ మహేష్, రజిని ,ధీరజ్, ఆస్తోటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : మండల కేంద్రమైన దుత్తలూరులో స్థానిక వైసిపి కార్యాలయం జెఎస్ఆర్ ఫౌండేషన్ దగ్గర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు తుమ్మల వెంగయ్యా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల వైసిపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండలాధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మేకల శీను, సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వీల్‌ఛైర్ వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ గౌరవ సభ్యులు బి.వి.రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.వి.ఎస్. ప్రసాద రావు వారి తల్లి సుబరత్నమ్మ జ్ఞాపకార్థంగా ముసునూరు ఇందిరమ్మ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్న దివ్యాంగుడు చిట్టేటి.సురేష్‌కు స్వయంగా వారి ఇంటికే వెళ్లి రూ.12 వేలు విలువ కలిగిన వీల్‌ఛైర్‌ను వితరణ చేశారు. సంస్థ గౌరవసభ్యులు విశ్రాంత బి సి హాస్టల్ వార్డెన్ షేక్ ఖాధర్‌బాషా, దాత ఎంవిఎస్ ప్రసాద రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, పిడుగు.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని హసనాపురం గ్రామంలోని ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారిని టీ రజిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఆర్‌పి ధరల కన్నా ఎక్కువ రేట్లకు ఎరువులను అమ్మరాదని, రైతులకు అవసరమైన ఎరువులను మాత్రమే విక్రయించాలని, రైతు అడిగిన ఎరువులతో పాటు ఇతర అనుబంధ పోషకాలను కొనాలని చెప్పవద్దని తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : రైతలకు ఎరువులను ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 5వేల ఎకరాలలో వరినాట్లు పూర్తి కాగా 500 ఎకరాలలో మిర్చి, 250 ఎకరాలలో బొప్పాయి పంటలు సాగులో ఉన్నాయన్నారు. రసాయన ఎరువులైన యూరియా మొదలగునవి అమ్మేటప్పుడు రైతులు అడిగిన ఉత్పత్తులను మాత్రమే అమ్మాలని మరే ఇతర ఎరువులు లేదా పురుగుమందులు వాటితో కలిపి లింక్ చేసి అమ్మరాదని డీలర్లకు ఆదేశించారు. ఎంఆర్‌పి ధరలకు మాత్రమే ఎరువులు అమ్మాలని, రైతులు కచ్చితంగా బిల్లు తీసుకోవాలని తెలియజేశారు.

పజాశక్తి-దుత్తలూరు : మండలంలోని ఎరువులు, పురుగుమందు షాపుల్లో శనివారం వ్యవసాయ అధికారి ఎన్.వెంకట సుబ్బారెడ్డి తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనిఖీలో భాగంగా యూరియా, కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్ ఎంఆర్‌పి ధరలకు మాత్రమే అమ్మాలని డీలర్లకు సూచించారు.రైతుకు అందుబాటులో ఎరువులు, ధరలు, షాపులోని నిలువలు ఎరువుల పట్టికలో సూచించాలని తెలిపారు.

బ్యాంకు సేవలపై అవగాహన



ప్రజాశక్తి - వరికుంటపాడు : వరికుంటపాడు సచివాలయంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరికుంటపాడు కెనరా బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలు అలవాటు చేసుకొని డిజిటల్ చెల్లింపులు, లావాదేవీలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దిలీప్ కుమార్, వెలుగు ఎ.పి.ఎం. సుధాకర్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు రామ్మోహన్, శశికుమార్, హరీష్, వెలుగు సిసి హబీబ్, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ అరుణ, టిడిపి నాయకులు పీరయ్య, అగ్రికల్చర్ అస్టెంట్ చంద్రశేఖర్, వి.ఒ.ఎ.లు, పొదుపు సభ్యులు పాల్గొన్నారు.

ఎంఇఒ తనిఖీలు



పిల్లలతో మాట్లాడుతున్న ఎంఇఒ

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యార్థులు అక్షరాలను గుర్తించడమే కాక పదాలను వ్యక్తీకరించాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అప్పసముద్రం మెయిన్, అప్పసముద్రం అంగన్‌వాడీ, చౌటపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అన్ని తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ ఒకటి రెండు తరగతుల విద్యార్థులు తెలుగులో అక్షరాలను గుర్తించడంతో పాటు చిన్నచిన్న పదాలను వ్యక్తీకరించే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పరిశీలిస్తూ భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకొని భోజనాన్ని పరిశీలించి సంతృప్తి చెంది భోజన నిర్వహులను అభినందించారు. పాఠశాలల అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలించి అన్ని రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు పాల్గొన్నారు.

నెల్లూరులో 'జికా' వైరస్ కలకలం..

ప్రజాశక్తి-నెల్లూరు

గడిచిన నాలుగు సంవత్సరాల క్రితం కోవిడ్ వైరస్ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఈ వైరస్ కారణంగా కుటుంబంలోని పెద్దలను కోల్పోయి అనేక మంది రోడ్డుపాలయ్యారు. మరి కొంత మంది చిన్నారులు దిక్కులేని అనాథలుగా మిగిలిపోయారు. అటువంటి ఘోరమైన గుర్తులను మరచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రజలకు జిల్లాలో జికా వైరస్ కేసు నమోదు అయినట్లు కథనాలు ప్రచురితం కావడంతో మరో మారు భయాందోళనలకు గురి చేసింది. జికా వైరస్ కేసు నమోదైనట్లు చెప్పుకుంటున్న గ్రామం వైపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పరుగులు తీశారు. ఆ గ్రామంలో 150 కుటుంబాలు ఉంటే వారిలో అనుమానం ఉన్న ప్రతి ఒక్క కుటుంబంలోని సభ్యుల నుంచి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది రక్తనమూనా తీసి పరీక్షల నిమిత్తం పూణే ల్యాబ్‌కు పంపించారు. అంతే కాకుండా వైరస్ సోకిందన్న బాలుడిని చెన్నయ్ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యసేవలందిస్తున్నారు. ఇదిలా ఉంటే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం జికా వైరస్‌పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ వైరస్ దోమకాటు వల్ల సోకుతుందని, డెంగీ, మలేరియా వంటి వ్యాధి వంటిదే అని చెబుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి వెళ్ళి ఫీవర్ సర్వే చేస్తున్నారన్నారు. ఎవరికైనా చలి, జ్వరం, చర్మం మీద దద్దుర్లు, దగ్గు, కళ్ళు ఎర్రబడటం తదితర అనారోగ్య లక్షణాలు ఉంటే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యుడి సలహాలు, సూచనలు తీసుకోని, అవసరమైతే మందులు వాడుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ లేకుండా, పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు భుజించరాదని, కాచి వడపోచిన నీటిని తాగాలన్నారు. జికా వైరస్ దోమ కాటువల్లనే వస్తుందని, ప్రజలకు డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ఏ విధంగా దోమల నుంచి వస్తాయో అదే విధంగా ఈ వైరస్ భారిన పడతారన్నారు. జికా వైరస్ సోకిన వారు సరైన సమయంలో చికిత్సలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మెదడుకు సోకి ప్రాణాంతకంగా మారిపోతుందన్నారు. ప్రజలకు ఎటువంటి సందేహం ఉన్నా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లేదా అర్బన్ హెల్త్ సెంటర్లను సందర్శించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎస్ఎఫ్ఐ 46వ మహాసభలు నిర్వహించారు. మహాసభ ముగింపు సందర్భంగా నూతన కమిటీని ప్రకటించింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న అనూహ్యమైన మార్పుల వల్ల ఏర్పడిన అల్పపీడనాల వల్ల జిల్లా తడిచి ముద్దైంది. వరుస వర్షాల వల్ల రైతాంగాం తీవ్రంగా నష్టపోయింది. వరి నారుమళ్లు నీట మునిగిపోవడంతో మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లు ఉందన్న చందంగా రైతుల పరిస్థితి తయారైంది.

వీక్షణం



'కాకాణి'ని కలిసిన డాక్టర్ ప్రణీత్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గం జిల్లా డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడిగా ఎంపికైన డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందచేసి అభినందనలు తెలిపారు. డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సారథ్యంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని, ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామన్నారు.



సభ్యత్వం అందుకుంటున్న నాగార్జునరెడ్డి

'చల్లా'కు టిడిపి శాశ్వత సభ్యత్వం

ప్రజాశక్తి-వెంకటాచలం: సర్వేపల్లి కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, టీడీపీ మండల ఉపాధ్యక్షులు చల్లా నాగార్జున రెడ్డి రూ.లక్ష రూపాయలు చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకు న్నారు. నెల్లూరు నగరం లోని వేదాయ పాలెం వద్ద ఉన్న సోమిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో శని వారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తింపు కార్డును అందు కున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో శాశ్వత సభ్యునిగా సభ్యత్వం పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సారథ్యంలో పార్టీ అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని వావిళ్లగ్రామంలో శనివారం తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. గ్రామ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ సదస్సులో సమస్యలను త్వరితగ తిన పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు :కోవూరు మండలం పడుగుపాడు-3 సచివాలయం పరిధిలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తహశీల్దార్ నిర్మలానంద బాబా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న ఈ గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయా ప్రాంత రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులు తమ పొలాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పూర్తి వివరాలతో ఒక అర్జీని రెవెన్యూ సదస్సులో ఇస్తే వాటిని నిశితంగా పరిశీలించి అర్జీదారునికి తగు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆయా గ్రామాల్లోని రైతులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 10 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఎ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుంటే జరిమానా తప్పదు

ప్రజాశక్తి-కోవూరు :ద్విచక్ర వాహనాన్ని నడిపే వాహన చోదకులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండడమే కాకుండా హెల్మెట్ ధరించి ఉండాలని లేనిపక్షంలో జరిమానా తప్పదని రవాణాశాఖ అధికారి పూర్ణచంద్రరావు అన్నారు. కోవూరు పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో లైసెన్సులు, 7హెల్మెట్లు లేని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు ద్విచక్ర వాహనాన్ని నడిపి ప్రమాదం సంభవిస్తే వాహన యజమాని పైనే కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కాలేజీ యువత లైసెన్సులు, హెల్మెట్లు లేకుండా ప్రయాణిస్తు న్నారని, దీని వలన వారి భవిష్యత్తే అంధకారం అయ్యే పరిస్థితి వస్తుం దన్నారు. ఇప్పటికే కళాశాలల్లో కూడా యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.

అధిక రేట్లకు యూరియా విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డి పాలెం: కొద్ది రోజులుగా రైతుల పడుతున్న ఇబ్బందులకు, నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది.రబీ సీజన్లో వరి సాగు చేస్తున్న రైతులకు ప్రయివేట్ ఎరువుల వ్యాపారుల నుంచి యూరియా అందక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు దుక్కి పిండి కొంటేనే యూరియా ఇస్తామని వ్యాపారులు విధించిన నిబంధనలతో రైతులు బేజారెత్తి పోయారు. సహకార సంఘాలలో పెద్ద రైతులకు తప్ప చిన్నా, సన్న కారు రైతులకు యూరియా అందని ద్రాక్షలా నిలిచిపో యింది. ఈ విషయాలపై వార్తా పత్రికలలో కథనాలు రావడంతో ఎట్టకేలకు అధికారులు కదిలారు. శనివారం బుచ్చిరెడ్డిపా లెం మండల ంలో ప్రయివేట్ ఎరువుల దుకాణాలను సహకార సంఘాలలోని ఎరువుల నిల్వలను సహాయ వ్యవసాయ సంచాలకులు కోవూరు డి సుజాత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 2250 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు 1993 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామన్నారు. ప్రతిరోజూ వవ్వేరు సొసైటీకి 36 మెట్రిక్ టన్నుల యూరియా రావడం



బుచ్చి ఎరువుల దుకాణంలో పరిశీలిస్తున్న అధికారి

జరుగుతుం దన్నారు. దుక్కి పిండి కొంటేనే యూరియా ఇస్తామని రైతులకు ఆంక్షలు పెడితే అటువంటి వారిపై చర్యలు తీసుకుం టామని డీలర్లను హెచ్చరించారు. యూరి యా కొనుగోలు విధానంలో ముందుగా స్థానికులకు ప్రాధా న్యత ఇవ్వబడుతుం దన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, సంగం మండల వ్యవసాయ అధికారి శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి :ఎరువులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మించి విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు హెచ్చరించారు. కలిగిరి, వింజమూరు లోని మన గ్రోమోర్ కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. అక్కడ రికార్డులను పరిశీలించారు. ఎరువుల దుకాణదారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించి నట్లయితే చర్యలు తీసుకుం టామన్నారు. ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడిన ట్లయితే దుకాణదారుల లైసెన్స్ సైతం రద్దు చేస్తామని హెచ్చరించారు. యూరి యా ఒక రైతుకు గరిష్ఠంగా 10 బస్తాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. దుకాణదా రులు ఎరువుల విక్రయా లను పిఒఎస్ యంత్రాల్లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. రికార్డులు సైతం ఎప్పటికప్పుడు తాజాపరుచు కోవాలని సూచించారు.



కలిగిరిలో పరిశీలిస్తున్న అధికారి

ట్రస్టు సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కోవూరు: బంగారయ్య- కమలమ్మల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమభావన ఫౌండేషన్ సహకారంతో వసతి గృహంలోని విద్యార్థులకు, గ్రామంలోని వృద్ధులకు 150కి పైగా దుప్పట్లు పంపిణీ చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. మండలంలోని పాటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం ట్రస్టు ఆధ్వర్యంలో ఫౌండేషన్ సహకారంతో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారయ్య - కమలమ్మలు



ఇరువురు గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులే అని వారి మరణానంతరం వారి కుమారులు, మనవళ్లు ప్రత్యేకంగా ట్రస్టు ఏర్పాటు చేసి ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమ న్నారు. వారి కుటుంబ సభ్యులు బండ్ల హరిప్రసాద్, బండ్ల మోహన్ చంద్ర, అట్ల చంద్రశేఖర్లు విదేశాల్లో ఉంటూ ఇటువంటి సేవా కార్యక్రమాలను విద్యాపరంగా విద్యార్థు లకు చేపట్టడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినంది స్తున్నామన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను వారు నిరంతరం చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమ ంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భీమతాటి వెంకటరమణయ్య, ఉపాధ్యాయులు డాక్టర్ ఆలీ, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. తిరుమలయ్య, ట్రస్టు సభ్యులు మోహన్‌చంద్ర, పాటూరు వసతి గృహ సంక్షేమాధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీల కంప్యూటరైజేషన్‌తో పారదర్శకత

ప్రజాశక్తి-కోవూరు :జిల్లాలోని 78 సహకార సొసైటీలకు గానూ ప్రస్తుతానికి 75కం ప్యూటరై జేషన్ కార్యక్రమం పూర్తయిందని దీని వలన పారదర్శకత వస్తుందని జిల్లా స హకార శాఖ అధికారి బి. గురప్ప అన్నారు. కోవూరులోని పడుగుపాడు సహకార సొసైటీని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి 78 సొసైటీల్లో ఈ కంప్యూటరైజేషన్ కార్యక్రమం పూర్తయిందని, 2024 ఆర్థిక సంవత్సరానికి చెందిన రికార్డులను కంప్యూటర్లో ఆన్లైన్ చేయాల్సి ఉందన్నారు. రానున్న జనవరి నుంచి జిల్లాలోని అన్ని సహకార సొసైటీల్లో మొత్తం సేవలు ఆన్లైన్లోనే జరుగుతాయన్నారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సొసైటీ అభివృద్ధికి గానూ 12 రకాల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సహకార్సే సమృద్ధిలో భాగంగా 2.30 లక్షల నూతన బహుళ ప్రయోజనకర సొసైటీల అభివృద్ధికి ఈ మంత్రిత్వ శాఖ ప్రత్యేక దృష్టి సారించింద న్నారు. సొసైటీల ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడం, రేషన్, ఎల్పీజీ, జన ఉచిత కేంద్రాలు, మీసేవ, సూపర్ మార్కెట్లు, సీఐజీ కేంద్రాలు ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సేవలు రైతులకు అందించడం, పండిన వంటకు ప్రొక్యూర్మెంట్ చేయడం, గోదాముల ఏర్పాటుతో పాటు గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే అన్ని బహుళ ప్రయోజనాలను ఈ సొసైటీల ద్వారా కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుతం సహకార సంఘాల సభ్యుల కేవైసీ కార్యక్రమాన్ని గ్రామ సచివా లయ సిబ్బంది ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ సీఈఓ కొండూరు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులు

సూర్యఘర్ పథకం వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకాన్ని ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులు వినియోగించుకోవాలని విద్యుత్తు శాఖ ఎస్ఇ వి.విజయన్ పిలుపు నిచ్చారు. శనివారం విద్యుత్ భవన్ లో మాట్లాడుతూ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సౌర విద్యుత్ వినియో గాన్ని ప్రోత్సహించేందుకు కాలనీవాసులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీచేశారు. ఎస్సీ , ఎస్టీ కాలనీలలో 200 యూనిట్లు వినియోగిస్తున్న గృహాలను గుర్తించి వారితో మాట్లాడి సౌర విద్యుత్ ఉపయోగాలను తెలియజేయాలన్నారు. సౌర విద్యుత్ తో ఆర్థిక భారం తగ్గడమే కాక మిగులు విద్యుత్ ద్వారా మరింత ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. కాలనీలలోని ఇళ్లపై సౌర పలకల ఏర్పాటుకు అణువుగా లేనిచోట కాలనీ సమీపంలోని ఖాళీ స్థలాలను గుర్తించి రెవెన్యూ అధికారులతో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు. గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.

ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులో మాజీ మంత్రివర్యులు వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ మండల పార్టీ అధ్యక్షులు ఎన్. పోతురాజు జె.సి.స్ కోఆర్డినేటర్ వి .ధనకోటి జిల్లా ఎస్సీ సెల్ చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి :కలిగిరిలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు: మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను విడవలూరు వైసిపి కార్యాలయంలో శనివారం వైసిపి సీనియర్ నాయకుడు కొండూరు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండూరు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో నాయకులు పూండ్ల అచ్యుత్ రెడ్డి, నవీన్ రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు: స్థానిక పాత బస్టాండ్ వైఎస్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా భారీ కేకును కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బర్తడే విశేషణం తెలియజేశారు.కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూడా ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎం. విజయ కుమార్ రెడ్డి, మద్దూరు బాబు, గణపవరం రమేష్ రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, ఆనంద, రాజశేఖర్, శ్రీనివాసులు రెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంచి నాయకుడని వైసీపీ సీనియర్ నాయకులు, విజయ డెయిరీ రాష్ట్ర మాజీ ఛైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి పేర్కొ న్నారు. మండలంలో శనివారం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరి గాయి. వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విజయ డెయిరీ రాష్ట్ర మాజీ ఛైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలతో ఎటువంటి పొత్తులు పెట్టు కోకుండా ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని కొ నియాడారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి శేషమ్మ, టంగుటూరు పద్మనాభరెడ్డి, ఇసనాక రమేష్ రెడ్డి, కాల్తీరెడ్డి సుబ్రహ్మణ్యం (సుబ్బారావు), మన్నెం సుబ్ర హ్మణ్యం గౌడ్, ఎంపీటీసీ శీనయ్య, చిరంజీవి గౌడ్, ఈదూరు రామాచార్యులు, సంధ్యారాణి పాల్గొన్నారు.



టిపి గూడూరులో

ధ్యానంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు: గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యక్తులు వారి బిజీ జీవితాల నుంచి సంపూర్ణత, ధ్యానంపై దృష్టి పెట్టడానికి సమయాన్ని వెచ్చించాలని ప్రోత్సహిస్తున్నా మన్నారు.